# నిండా ముంచే కాంగ్రెసోళ్లను నమ్మం

## నేతల మాటలపై కర్షకుల ఆగ్రహం

### సీఎం కేసీఆర్ రైతులకు చానా మేలు చేశారు



తెలంగాణ రాష్ట్రం వచ్చాక సీఎం కేసీఆర్ రైతులకు చానా మేలు చేశారు. ముఖ్యంగా 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తు న్నారు. పంటలు బాగా పండుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే మూడు గంటల విద్యుత్‌ను అంటున్నారు. రైతులు మళ్లీ బజారున పడతారు. మళ్లీ కేసీఆర్ సీఎం కావాలి, కారు గుర్తుకే ఓటేస్తాం.

**–గంది సైదులు, రైతు, దుద్దిపుడి, వైరా**

### కాంగ్రెసోళ్లకు వ్యవసాయంపై అవగాహన లేదు



కాంగ్రెస్ నాయకులకు వ్యవసాయంపైన ఎలాంటి అవగాహన లేదు. మూడు గంటల కరెంట్ సరిపోతుందని చెప్పడం విడ్డూరంగా ఉంది. రైతులెవరైనా 10 హెచ్‌పీ మోటరు అమర్చుకుంటారా? ఇప్పుడున్న ట్రాన్స్‌ఫార్మర్లు కూడా పనిచేయవు. 24గంటల కరెంట్ ఇస్తేనే రైతులకు మేలు జరుగుతుంది. మూడు గంటలు కరెంట్ ఇస్తే ఒక ట్రాన్స్‌ఫార్మర్‌పై ఒక పది మంది వరకు రైతులు ఉంటే వాళ్లందరూ ఎలా నీళ్లు కట్టడానికి వీలుంటుంది. ఇది నిజంగా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర. రైతులను మళ్లీ దగా చేయడానికి ఆడుతున్న నాటకాలు. తెలంగాణ ప్రభుత్వం ద్వారానే రైతులకు మేలు కలుగుతుంది. ఉచితంగా 24 గంటలు కరెంట్ ఇస్తున్న వారికే మా మద్దతు.

**– కొమ్ము యాకూబ్, జన్నారం, ఏన్కూరు**

### కరెంట్ కష్టాలు తీర్చిందే బీఆర్ఎస్



ఎన్నో ఏండ్లుగా నీళ్ల కోసం కటకటలాడిన రైతు కష్టాలు తీర్చిందే బీఆర్ఎస్ ప్రభుత్వం. కేసీఆర్ సార్ గెలిచాక కరెంట్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. రైతుకు 24గంటల కరెంట్ ఉండేలాగా ఏర్పాటు చేశారు. రైతులు వీలు చూసుకొని తమ చేలను మోటర్లతో తడుపుకునే అవకాశం కల్పించారు. నా వరకు నేను ఎంతో ప్రశాంతంగా పంటలు పండించుకుంటున్నాను. ఎలాంటి ఇబ్బందులు లేవు. గిట్టుబాటు ధర సైతం కనిపిస్తున్నారు. గత ప్రభుత్వాల హయాంలో రోజులో కొద్దిసేపు మాత్రమే కరెంట్ ఉండేది. అర్ధరాత్రిలో మోటర్లు వేయడానికి వెళ్లి మా మండలంలో ఎంతోమంది రైతులు మృత్యువాత పడ్డారు. అలాంటి కష్టాలు తీర్చిన టీఆర్ఎస్‌ను మళ్లీ గెలిపిస్తాం. రైతు వ్యతిరేక ప్రభుత్వాలకు ఓటు వేయం.

**– వేములపల్లి సత్యనారాయణ, రైతు, సుజాతనగర్**

### కాంగ్రెస్‌కు ఓటేస్తే.. రైతులు ఆగమాగం



బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఇస్తున్న 24 గంటల ఉచిత వ్యవసాయ విద్యుత్తుతో పుష్కలంగా రెండు పంటలు పండించుకుంటున్నం. గడిచిన పదేండ్ల నుంచి రైతు కుటుంబాలు సంతోషంగా ఉన్నయి. కాంగ్రెస్ హయాంలో కరెంటు, నీళ్లు ఉండేవి కావు. మళ్లీ కాంగ్రెస్ వస్తే రైతులకు కరెంటు కష్టాలు తప్పవు. కాంగ్రెస్ వస్తే సబ్ స్టేషన్ల ముట్టడి, రోడ్లపై ధర్నాలు చేసుడే ఉంటది. కాంగ్రెస్ ఇస్తామంటున్న మూడు గంటల కరెంటు ఏమాత్రం సరిపోదు. 10 హెచ్‌పీ మోటర్ కొనడం కష్టమవుతుంది. 10 హెచ్‌పీ మోటర్లు పెడితే బోరు బావులు ఇంకిపోతాయి. మూడు గంటల కరెంటుతో మొదటి మూడు మడులు కూడా సాగవు. ఎన్నికలు రావడంతో మాయమాటలు చెప్తున్న కాంగ్రెస్‌ను రైతులు నమ్మొద్దు. ఇప్పుడిప్పుడే బాగుపడుతున్న వ్యవసాయ రంగాన్ని ఆగం చేసుకోవద్దు. రైతు సంక్షేమాన్నే కోరే బీఆర్ఎస్ ప్రభుత్వానికే రైతుల మద్దతు ఉంటుంది.

**– ముక్కు నాసర్ రెడ్డి, రైతు, ఈబయ్యారం, పినపాక మండలం**

### ధరణి ఉండాలి, కేసీఆరే రావాలి



రైతుల భూములకు ఎసరు పెట్టేం దుకు.. ప్రశాంతమైన పల్లెల్లో రైతుల మధ్య భూ చిచ్చు రాజేసేందుకు కాంగ్రెస్ నాయకులు ఆరాటపడుతున్న ట్లున్నది. కాంగ్రెస్ నేతల హయాంలో రైతులుగా ఎన్నో ఇబ్బందులు పడ్డాం. భూ రికార్డుల కోసం రెవెన్యూ కార్యాల యాల చుట్టూ కాళ్లరిగేలా తిరిగాం. తెలంగాణ వచ్చాక ముఖ్యమంత్రి కేసీ ఆర్ సారు తెచ్చిన ధరణి పోర్టల్‌తో రైతుల భూములకు రక్షణ కలిగింది. రికార్డులు భద్రంగా ఉన్నాయి. రైతుబంధు వస్తున్నది. 24 గంటల కరెంటు ఉంది. రైతులకు ఇంకేం కావాలి? ధరణి ఉండాలి.. కాంగ్రెసోళ్లు తెచ్చే భూమాత వద్దు. మళ్లీ కేసీఆరే రావాలని బలంగా కోరుకుంటున్నాం. అన్న దాతల మద్దతు ఆయనకే ఉంటుంది.

**– పింగళి వెంకన్న, రైతు, బూర్గంపహాడ్**

### మాకు ధరణే కావాలి



ఏండ్లకొద్ది భూమి రికార్డులు సరిగా లేక ఆఫీసుల చుట్టూ తిరిగి తిరిగి ఆగమైనం. ఎవరూ పట్టించుకోలేదు. నాడు ఆఫీసర్లదే రాజ్యం. వాళ్లు అడిగినంత ఇయ్యాల్సిందే. లేదంటే పని కాకపాయే. ఇప్పుడు రైతుల భూములకు భద్రంగా ఉంచిన ధరణిని తీసేస్తానంటే.. ఎవడూ ఊకునేటోడు లేడు. రైతులను నట్టేట ముంచాలని కాంగ్రెస్ చూస్తోంది. ఎవసం ఎరగని కాంగ్రెస్ నాయకులు రైతుకు ఏం మేలు చేస్తారు? భూమాత పేరుతో రైతులకు మళ్లీ పాత పరిస్థితే ఎదురవుతుంది. రికార్డుల్లో గతంలో ఉన్నట్టు మానేదారు, పట్టాదారు, అనుభవదారు కాలమ్స్ పెడితే.. పాత కథ మొదటికి వస్తుంది. అలాంటి రోజులు మాకు వద్దు.

**– వై.చంద్రశేఖర్‌రెడ్డి, రైతు, మొండికుంట, అశ్వాపురం మండలం**



### వ్యవసాయం తెలియనోడు రేవంత్ రెడ్డి



వ్యవసాయం మీద పూటకో మాట మాట్లా డుతాడు. అసలు రేవంత్ రెడ్డికి ఎద్దు, వ్యవ సాయం అంటే ఏమిటో తెలుసా..? రేవం త్‌కి రైతులంటే అంత చులకనా..? ఓసారి రైతులకు మూడు గంటలు కరెంటు చాలం టాడు, ఇంకోసారి 10 హెచ్‌పీ మోటర్లం టడు. రైతుబంధు– కౌలు రైతుకు ఇస్తే భూమి యజమానికి రాదని ఒకసారి, భూమి యజమానికి ఇస్తే కౌలు రైతుకు రాదని ఇంకోసారి, భూమి యజమాని/కౌలు రైతు.. ఇద్దరిలో ఎవరో ఒకరికే ఇస్తామని మరోసారి.. ఇలా, రేవంత్ రెడ్డి చెప్పే రకరకాల మాటలను ఎలా నమ్మాలి? ఏది నమ్మాలి? రేవంత్ రెడ్డి మాటలతో కాంగ్రెస్ హామీలన్నీ బూటకమే అనిపిస్తున్నది. ఆయన చెప్పే మాటలను రైతులు ఎవ్వరూ నమ్మే పరిస్థితిలో లేరు. ఒకవేళ నమ్మితే రైతులకు ఇబ్బందులు తప్పవు. సీఎం కేసీఆర్ పాలనలో రైతులంతా సుఖ సంతోషాలతో ఉన్నారు. 24 గంటల కరెంటుతో పుష్కలంగా రెండు పంటలు పండుతున్నాయి. రైతులు రారాజులుగా బతుకుతున్నారు. సీఎం కేసీఆర్‌కే రైతుల సంపూర్ణ మద్దతు ఉంది.

**– పుచ్చకాయల నర్సారెడ్డి, రైతు, రాజాపురం, అన్నపురెడ్డిపల్లి మండలం**

### బీఆర్ఎస్‌తోనే 24 గంటల ఉచిత విద్యుత్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలోనే రైతులకు 24గంటల కరెంట్ అందుతోంది. ఉచిత విద్యుత్ ఇచ్చి రైతులకు ఎంతో మేలు చేస్తున్నది. ఉచిత విద్యుత్ వల్ల పంటలు బాగా పండుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కరెంట్ కష్టాలు ఎంత చెప్పినా తక్కువే. రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ ఇచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వానికే మా ఓటు. కారు గుర్తుకు ఓటు వేసి భద్రాచలం అభ్యర్థి తెల్లంను గెలిపించుకుంటాం.

**– పూదోట శ్రీనివాసరావు, చిన్నబండ్రేవు, పర్ణశాల**

### ధరణితోనే రైతులకు మేలు



ధరణితోనే భూ సమస్యలకు పరి ష్కారం దొరికింది. దళారీ వ్యవస్థ రద్దయింది. పటేల్, పట్వారీల పెత్తనం, భూ వివాదాలు పోయాయి. కాంగ్రెస్ వస్తే ధరణి రద్దు చేసి భూమాత తెస్తానం టోంది. దీని వల్ల మళ్లీ భూ వివా దాలు తప్పవు. రికార్డులు తారు మారవుతాయి. మాకు బీఆర్ఎస్ ప్రభుత్వమే కావాలి. కాంగ్రెస్ వద్దు.. భూమాత వద్దు.

**– పుష్పాల చందర్‌రావు, రైతు, ములకలపల్లి**

### ధరణి వల్ల ఎంతో ఉపయోగం



ధరణి వల్ల రైతులకు ఎంతో ఉపయోగం ఉంది. గ్రామాల్లో ఉన్న రైతుల భూముల వివరాలు ధరణి పోర్టల్‌లో ఆన్‌లైన్‌లో ఉన్నాయి. ఆన్‌లైన్‌లో ఏ సమయంలో అయినా చెక్ చేసుకోవచ్చు. ధరణి వల్ల మాలాంటి రైతులకు ఎంతో మేలు జరుగు తున్నది. రైతుబంధు, రైతుబీమా అందుతు న్నాయి. నేను నా కుటుంబం అందరం ఈ ఎన్నికల్లో కారు గుర్తుకే ఓట్లు వేస్తాం. భద్రా చలం ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రా వ్‌ను గెలిపించుకుంటాం.

**– వాగి రాజు, గోవిందపురం, పర్ణశాల**